# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ ఆదివారం, 07 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 39 పేజీలు 08 వెల : 6/-


## ఉప రాష్ట్రపతి అభ్యర్థి విజయంపై

# ఇండియా కూటమిలో ధీమా

- ఎన్‌డిఏ కూటమిలో నిశ్శబ్ద విప్లవం అసంతృప్తి మంటలు?
- విప్ లేకుండా జరిగే ఎన్నికల్లో ఇండియా కూటమిలో పెరిగిన మనోబలం
- ఎన్‌డిఏ కూటమికి పెద్ద పరీక్షగా? ఎంపీల కదలికలపై నిఘా, డిన్నర్ డిప్లమసి, క్రాస్ ఓటింగ్ హెూమ్?
- పార్లమెంట్ క్లబ్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఓటమి, ఎన్డీఏ కూటమి ఎంపీలలో పెరిగిన మనోధర్యం?
- తమ ఓటుకు విలువ ఉన్నదన్న భావన ఎన్డీఏలోని మిత్రపక్షాల లో నింపిన ధైర్యం
- ఇండియా కూటమి అభ్యర్థి గెలుపు ఖాయం చేసుకున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి!
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తెలంగాణ కాంగ్రెస్ ప్రతినిధి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆశాభావం

టైమ్స్ ఆఫ్ వార్త – ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

ఈ నెల 9న జరగబోవు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి బలపరిచే స్వతంత్ర అభ్యర్థి సుప్రీంకోర్టు జస్టిస్ సుదర్శన్ రెడ్డి విజయం సాధించి చరిత్ర సృష్టించబోతున్నాడని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, భువనగిరి పార్ల మెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్త పరిచారు. గోవా రాష్ట్రంలో వద్రిక్ –ఆల్బర్ట్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ, ఉపాధి కల్పన అవకాశాలపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ లో చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎంపీ వాడియం కావ్య సుధా జి, సిపిఐ, సిపిఎం, ఇతర రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ తో యువత ఉపాధి అవకాశాలు కోల్పోకుండా వారిలో దాగి ఉన్న సృజనాత్మక స్కిల్ డెవలప్మెంట్ వృద్ధిపరచడం కోసం కేంద్ర ప్రభుత్వం కొన్ని పథకాలను ప్రవేశపెడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టైమ్స్ ఆఫ్ వార్త ప్రత్యేక ప్రతినిధితో మాట్లాడుతూ, గత 11 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వంలో గుజరాత్ లాబీ పెత్తనం చాలా ఇస్తూ తన కూటమి ఎంపీలతో కొనసాగుతున్న ప్రభుత్వం వారిలో నిరాశ నిస్పృహలను నింపిందని, అంతేగాక వారిలో దాగి ఉన్న అసహనాన్ని లభిస్తుందని, తిప్పు లేకుండా జరిగే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ భయం మోదీ షా లను కుదిపేస్తుందని ఆయన దుయ్యబట్టారు. దేశ ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎన్నిక నేపథ్యంలో, ఇటీవల జరిగిన ఢిల్లీ పార్లమెంట్ క్లబ్ ఎన్నికల్లో బిజెపి(అమిత్ షా) నిలబెట్టిన అభ్యర్థి ఓటమి పాలు కావడంతో ఎన్డీఏ కూటమి మిత్ర పక్షాల ఎంపీలలో మనో ధైర్యం నింపిందని, తమ ఓటు కూడా విలువ పెరిగిందని వారు భావిస్తున్నట్టు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇండియా కూటమి లబ్ధి పొందే అవకాశం ఉందని భావించిన గుజరాత్ లాబీ ఎన్‌డిఏ ఎంపీలపై నిరంతర నిఘా ఉంచుతూ, బుజ్జ



గింపులకు పాల్పడుతుందని ఆయన విమర్శించారు. వారి మిత్రపక్షాల ఎంపీలను ఎంతకాలం కట్టడి చేస్తారని, ఇండియా కూటమి చిన్నచిన్న పార్టీల ఎంపీలలో దాగి ఉన్న అసంతృప్తి, భిన్నాభిప్రాయం జరగబోయే ఎన్నికల్లో స్పష్టం కాబోతున్నదని ప్రధానమంత్రి ఎన్డీఏ బలహీనత దేశానికి తెలిసిపోయే అవకాశం ఉందని చామల కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. ఇంతకాలం బిజెపి ఏకపక్షంగా చెలాయిస్తున్న ఆధిపత్యం వారి మిత్రపక్షాల రాష్ట్రాల ప్రయోజనాలు పట్టించుకోక,గత రెండు రోజులనుండి బుజ్జగింపుల పర్వం ఏమిటని, సమయం చూసి బిజెపికి వాత పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. బీహార్ జెడి(యు), ఎల్‌జెపి పార్టీలకు చెందిన ఎంపీలలో అసంతృప్తి, మహారాష్ట్ర శివసేన (షిండే) ఎన్‌సిపి (అజిత్ పవర్) వర్గంలో అసహనం,

మిగతా 6లో..

## బాలాపూర్ లడ్డు రూ.35లక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :
వినాయకుడి లడ్డుకు ఎంతటి ప్రాధాన్యత, క్రేజీ ఉన్న విషయం తెలిసిందే. వేలు.. లక్షలు, కోట్లు ధరలు పెట్టి గణనాధుడిల డ్డూలను కైవసం చేసుకున్నారు. బండ్లగూడ జాగీరులో రికార్డు స్థాయిలో రూ. 2.32 కోట్లు పలకగా, బాలాపూర్ వినాయకుడి లడ్డూను రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. కాగా, కొత్తపేట్‌లో ఓ విద్యార్థి అనూహ్యం గా కేవలం రూ.99కే దక్కించుకోవడం విశేషం. నగర శివార్లలోని రిచ్‌మండ్ విల్లాలో గణనాథుడి లడ్డుకు రికార్డు ధర పలికింది. విల్లా సభ్యులు ఏకంగా రూ.2.32 కోట్లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ గేటెడ్ కమ్యూనిటీలో లడ్డు ధర గతేడాది కన్నా భారీగా పలకడం గమనార్హం. గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రిచ్‌మండ్ విల్లాస్‌లో ప్రతి యేడాదిలాగే ఈ ఏడాది సైతం గణనాధుని లడ్డు వేలంపాట అంద రి దృష్టిని ఆకర్షించింది. గత ఏడాది ఇక్క డ గణపతి లడ్డూ వేలంపాటలో రూ.1.87 కోట్లు పలికిన విషయం తెలిసిందే. ఈసారి 10 కేజీల గణపతి లడ్డు వేలం పాటలో అత్యధికంగా రూ.2.32కోట్లు పలికి చరిత్ర సృష్టించింది. వేలం పాటలో కమ్యూనిటీ సభ్యులు ఈ లడ్డును దక్కించు కోవడం మరో విశేషం. వేలం పాట ద్వారా వచ్చే ఈ డబ్బుతో రిచ్‌మండ్ విల్లా ద్వారా ఏర్పాటుచేసిన ట్రస్టు తరపున ప్రతియేటా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. అనాథ పిల్లలకు, వృద్ధులకు చేయూత నిస్తున్నామని తెలిపారు. విల్లా సభ్యులందరీ సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

### బాలాపూర్‌లో రూ.35లక్షలు

బాలాపూర్ వినాయకుడి లడ్డుకు రికార్డుస్థాయి ధర పలికింది. శనివారం నిర్వహించిన వేలం పాటలో కర్మన్‌ఘాట్‌కు చెందిన స్టీల్‌వ్యాపారి, బిజెపి నేత లింగాల దశరథ్‌గౌడ్ రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. బాలా పూర్ లడ్డు అంటే తనకు ఎంతో ఇష్టమని..వేలం పాటలో దక్కించ ుకు న్న ఈ లడ్డును ప్రధాని మోడికి అందజేస్తానని దశరథ్‌గౌడ్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా నిమజ్జనోత్సవం

**ప్రశాంతంగా గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ బడాగణేశ్**

**జనసంద్రంగా మారిన ట్యాంక్ బండ్**

**ఆకస్మికంగా ట్యాంక్‌బండ్‌కు సీఎం**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :
హైదరాబాద్ నగరంలో గణేశ్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. జై బోలో గణేష్ మహారాజ్‌కీ జై అంటూ చిన్నాపెద్దా తేడా లేకుండా చేస్తున్న నృత్యాలు.. డ్యాన్స్ స్టెప్పులు, పీకల మోతలు, డప్పుచప్పుళ్లతో.. శంకర్‌కా భేటా.. ఘూడీమే బైటా.. అంటూ ప్రజల నినా దాలతో నగరంలో హెూరెత్తిపోయింది. జంటనగరాలతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి వచ్చిన వేలాది మంది ప్రజలతో ట్యాంక్‌బండ్ పరిసరాలు కిటకిటలా డాయి. శనివారం వేల సంఖ్యలో విగ్రహాలు హుస్సేన్ సాగర్‌తోపాటు పలు ప్రాంతాల్లో గణనాథులు గంగమ్మ ఒడికి చేరాయి. పలు రూపాల్లో కొలువైన గణనాథుని విగ్రహాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఖైరతాబాద్



మహాగణపతి శోభాయాత్రను చూడటానికి జనం భారీగా తరలిరావడంతో ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు కిక్కిరిశాయి. నిమజ్జన ప్రక్రియను మంత్రి పొన్నం ప్రభాకర్, డీజీపీ జితేందర్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సీపీ సివి.ఆనంద్ హెలికాప్టర్‌లో ఏరియల్ వ్యూ ద్వారా పర్యవేక్షించారు. ట్యాంక్‌బండ్‌పై సీఎం రేవంత్ రెడ్డి, విపక్ష నేత కేసీఆర్ పేరుతో ఆలపించిన పాటలు హెూరెత్తించాయి. దాంతో సందర్శకులు, రాజకీ య నాయకులు సైతం నృత్యాలు చేశారు.


మిగతా 6లో..

## రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోదీ భేటీ

**జపాన్, చైనా పర్యటనలపై చర్చ**

**జీఎస్టీ సంస్కరణలపై కూడా**

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమయ్యారు. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఆయన తాను ఇటీవల జరిపిన జపాన్, చైనా పర్యటనల గురించి వివరించారు. జపాన్‌తో జరిగిన ఒప్పందాల గురించి తెలిపారు. అదే సమయంలో చైనాలోని తియాన్‌జెన్ నగరంలో జరిగిన ఎస్‌సీఓ సమావేశం వివరాలు కూడా పంచుకున్నారు. ఎస్‌సీఓ వేదికగా రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లతో జరిగిన సమావేశాలపై ముర్ముకు వివరించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ



సంస్కరణలపై కూడా రాష్ట్రపతికి వివరించినట్లు సమాచారం.

## నాపై ఆరోపణలు

## వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నా



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :
తెలంగాణ రాష్ట్ర సాధనలో నా ని బద్ధత అందరికీ తెలుసు అని, ఉ ద్యమం నుంచి 25 ఏళ్లుగా తన ప్రస్థానం తెరిచిన పుస్తకమని మా జీ మం త్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌పేర్కొన్నారు. ఇటీవల తనపైనా, పార్టీపైనా కొందరు ఆరోపణలు చేశారని, అయితే అవి ఎం దుకు చేశారో, ఎవరి లబ్ధికోసం చేశారో వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నానని పేర్కొన్నారు. లండన్ ప ర్యటన ముగించుకుని శనివారం ఉదయం హరీష్‌రావు హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల ఎంఎల్‌సి కవిత తనపై చేసిన వ్యాఖ్యలపై హరీష్‌రావు స్పందించారు. కెసిఆర్ గత పదేళ్లుగా నిర్మించిన ఒక్కో వ్యవస్థను సిఎం రేవంత్‌రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఓ వైపు రైతులు యూరియా కొరతతో ఇబ్బంది పడుతుంటే ఇలాంటి దిగజారుడు రాజకీయాలు మంచివి కావు అని హితవు పలికారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడమే తమ ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. కెసిఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తామని హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సహా పార్టీ ముఖ్యనేతలతో శనివారం సమావేశమయ్యారు. హరీష్ రావుపై ఎంఎల్‌సి కవిత చేసిన ఆరోపణలు, తాజా రాజకీయ పరిస్థితులపై ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. ఎంఎల్‌సి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డితో పాటు పలువురు మాజీ ఎంఎల్‌సిలు, పార్టీ ముఖ్యనేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఎంఎల్‌సి కవిత మాజీ మంత్రి హరీష్‌రావు, ఎంఎల్‌సి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిపై చేసిన ఆరోపణలపై సమావేశంలో చర్చించినట్లు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సిబిఐ విచారణతో పాటు కవిత ఆరోపణల నేపథ్యంలో కెసిఆర్‌తో హరీష్‌రావు భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, కవిత రాజీనామా, పార్టీ ముఖ్యనేతలపై ఆమె ఆరోపణలు తదితర అంశాలపై అనుసరించాల్సిన వ్యూహంపై ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

TIMES OF VARTHA (07-09-2025)_times of varha main (13-2).qxd 9/7/2025 9:04 AM Page 2

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
07-09-2025


## మండల సమస్యల పరిష్కారం కోసమే భట్టిని కలిశా

**పెంట్యాల పుల్లయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త –చింతకాని :



మండలంలో రాజకీయ వేడెక్కుతున్న నేపథ్యంలో తనపై వస్తున్న వదంతులను పెంట్యాల పుల్లయ్య ఖండించారు. "సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నట్టు నేను పార్టీ మారడం నిజం కాదు. ఉపముఖ్యమంత్రి, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలవడం మాత్రం వాస్తవమే" అని ఆయన తెలిపారు. మండల సమస్యల పరిష్కారానికే ఈ భేటీ జరిగిందని పుల్లయ్య స్పష్టం చేశారు. యూరియా కొరత నేపథ్యంలో చింతకాని మండలానికి అదనపు బ్యాగులు కేటాయించాలని, రెండు గ్రామాలకు ఒక్కో సొసైటీ గోదాం ఏర్పాటు చేయాలని, ప్రొద్దుటూరుతో పాటు కొన్ని గ్రామాల్లో ఇళ్ల కేటాయింపులు పెంచాలని వినతి పత్రం అందజేశానని తెలిపారు. అలాగే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వెనక్కి వెళ్ళిపోయాయని, వాటిని తిరిగి ఇవ్వాలని కోరారు. అభివృద్ధి, పారిశుద్ధ్యానికి తగిన నిధులు కేటాయించాలని, ఎమ్మెల్యే ఫండ్స్ ద్వారా సహకారం అందించాలని కోరినట్టు వివరించారు. "ఈ భేటీలో ఎలాంటి రాజకీయ ప్రస్తావన జరగలేదు. పూర్తిగా మండల ప్రజా సమస్యల గురించే చర్చించాను" అని పెంట్యాల పుల్లయ్య స్పష్టం చేశారు.

## దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

ఖమ్మంలోని దంసలాపురం వద్ద దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పరిశశీలించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



## మంచర్ల గూడెంలో రూ.27100లకు లడ్డుని దక్కించుకున్న పల్లె జంగయ్య గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త – శంకర్‌పల్లి :



మంచెర్లగూడెంలో వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గౌడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గణనాథుని లడ్డూలకు వేలం వేశారు. మొదటి లడ్డూని గ్రామానికి చెందిన పల్లె జంగయ్య గౌడ్ రూ. 27,100కి సొంతం చేసుకోగా, రెండవ లడ్డూని బద్రి వెంకటేష్ గౌడ్ రూ. 20,600కి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. గణనాథుని కటాక్షం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని గౌడ్స్ అసోసియేషన్ సభ్యులు ఆకాంక్షించారు.

## వాతావరణం బట్టి పంట కోతలు చేసుకోవాలి

**ఏడీఏ విజయచంద్ర**

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని :



చింతకాని మండలంలోని పందిళ్లపల్లిలో శనివారం మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర పర్యటించారు. పెసర పంటలను పరిశీలించిన ఆయన రైతులకు సూచనలు చేశారు. వాతావరణ అనుకూలతను బట్టి పంట కోతలు చేసుకోవాలని రైతులకు సూచించారు. పత్తి పంట పొలాల్లో నిల్వ నీటిని వెంటనే తొలగించాలని సూచించారు. పంటలో రోగనిరోధక శక్తిని పెంచేందుకు, తక్షణ రికవరీ కోసం నీటిలో కరిగే 13–0–45 ఎరువును ఒక లీటరు నీటికి 5–10 గ్రాముల చొప్పున పిచికారి చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అలాగే రైతులందరూ లిలినానో యూరియాను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.మానస, వ్యవసాయ విస్తీర్ణ అధికారి బి.కార్తీక్, రైతులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్

**ఆర్మూర్, ఉమ్మెడ, యంచగోదావరి వద్ద నిమజ్జన తీరుతెన్నుల పరిశీలన**

**ప్రమాదాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశం**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్



వినాయక నిమజ్జనోత్సవం సజావుగా జరిగేలా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. శనివారం ఆయన ఆర్మూర్ పట్టణంలోని గూండ్ల చెరువు, నందిపేట మండలం ఉమ్మెడ, నవీపేట్ మండలం యంచ గోదావరి వంతెన వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. విగ్రహాల నిమజ్జన తీరుతెన్నులను గమనించి, అధికారులు ఎలాంటి విఘాతం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా నిమజ్జనం పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు, గజ ఈతగాళ్లు, బోట్లు, మెడికల్ టీంలు, క్రేన్ సదుపాయాలు, లైటింగ్, అంబులెన్స్ వంటి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశించిన విధులను ఖచ్చితంగా అమలు చేసి, నిమజ్జనోత్సవం ప్రశాంతంగా ముగిసేలా చూడాలని సూచించారు.

**సార్వజనిక్ గణేష్ మండలి వద్ద ప్రత్యేక పూజలు**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బలోని సార్వజనిక్ గణేష్ మండలి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, సీపీ పి. సాయి చైతన్య, నుడా ఛైర్మన్ కేశ వేణు తదితరులు పాల్గొన్నారు. మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించిన అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు నిమజ్జన శోభాయాత్ర రథానికి టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు ప్రజాప్రతినిధులకు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార ఫెడరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, నగర కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు కూడా పాల్గొన్నారు. తరువాత మండలి సభ్యులు జెండా ఊపి శోభాయాత్ర రథాన్ని ప్రారంభించారు. అలంకరించిన రథం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాష్ట్రం, జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ ఆకాంక్షించారు.

## "పక్కాగా పంట నష్టం వివరాలు పొందుపర్చాలి"



**కూలీలచే ఇసుక మేటలు తొలగింపజేసేలా చర్యలు తీసుకోవాలి**

**ఐడీఓసీలో కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీలు**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని పలు శాఖల కార్యాలయాలను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వ్యవసాయ, హౌసింగ్ కార్యాలయాలను సందర్శించి, ఆ శాఖల పనితీరును సమీక్షించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలకు సంబంధించి రూపొందించిన నివేదికలు పరిశీలించారు. బాధిత రైతులకు ప్రభుత్వపరంగా సహాయం అందేలా పక్కాగా పంట నష్టం వివరాలు పొందుపర్చాలని సూచించారు. భారీ వర్షాల వల్ల సంభవించిన వరదల కారణంగా సిరికొండ, ధర్పల్లి, భీమ్గల్, ఇందల్వాయి, వేల్పూర్, వర్ని మండలాలలో పలు పంట పొలాల్లో ఇసుక మేటలు వేసిందని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈజీఎస్ కూలీలచే ఈ ఇసుక మేటలు తొలగింపజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ.ఓలు, ఏ.ఈ.ఓలు, ఇతర వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇసుక మేటలు వేసిన పంట భూముల వివరాలను ఉపాధి హామీ అధికారులకు అందిస్తే, వారు ఈజీఎస్ కూలీలచే ఇసుక మేటలు తొలగింపజేస్తారని, పరస్పర సమన్వయంతో రైతులకు ప్రయోజనం చేకూరేలా చూడాలన్నారు. ఈజీఎస్ కాంపోనెంట్ కింద అన్ని జీపీల పరిధిలో విరివిరిగా పనులు గుర్తిస్తూ, వాటిని చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓ సాయాగౌడ్ ను ఆదేశించారు. తద్వారా గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. హౌసింగ్ శాఖను తనిఖీ చేసిన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని సమీక్షించారు. మంజూరీ తెలుపబడిన లబ్ధిదారులు అందరూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల వివిధ దశలను అనుసరిస్తూ లబ్ధిదారులకు వెంటదివెంట బిల్లులు వారి ఖాతాలలో జమ అయ్యేలా చూడాలన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జె. గోవిందు, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఈ.ఈ నివర్తి తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల పరామర్శ..

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



అనారోగ్యంతో బాధపడుతున్న చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోమట్ల గూడెం మాజీ సర్పంచ్ శ్రీ వేముల నర్సయ్య తన స్వగ్రామం కోమట్ల గూడెం గ్రామంలో చింతకాని బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించడం జరిగినది. పరామర్శించిన వారిలో చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మంకెన రమేష్ ,బొడ్డు వెంకటరామయ్య , రాయల శ్రీనివాస రావు ,నన్నక కోటయ్య , పోనుగోటి రత్నాకర్ , పాపినేని రంగారావు, గడ్డం శ్రీనివాసరావు, శీలం సీతా రెడ్డి ,బొగ్గారపు ఎరమల అప్పి రెడ్డి,ఆవులూరి లచ్చిరెడ్డి, కొండూరు పరిశుద్ధరావు, అంకాలు, నెంబర్ వెంకటేశ్వర్లు, వేముల సీతారాములు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం



టైమ్స్ ఆఫ్ వార్త – బిక్నూర్

సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనుంది. సాయంత్రం 8.55 గంటలకు ప్రారంభమై, రాత్రి 12.22 గంటల వరకు కొనసాగుతుంది. మొత్తం ఐదు గంటల 27 నిమిషాలు గ్రహణం ఉండగా, సంపూర్ణ గ్రహణం 82 నిమిషాలపాటు కనిపిస్తుంది. భూమి వాతావరణం కారణంగా చంద్రుడు ఎర్రగా కనిపించనున్నందున దీనిని 'బ్లడ్ మూన్'గా పిలుస్తారు. మన దేశంతో పాటు ఆసియా, ఆస్ట్రేలియా, తూర్పు ఆఫ్రికా ప్రాంతాల్లో కూడా ఈ గ్రహణం స్పష్టంగా కనిపిస్తుంది. పండితుల ప్రకారం.. గ్రహణానికి రెండు గంటల ముందు భోజనం పూర్తి చేయాలి. ఈ సమయంలో జపం, ధ్యానం, మంత్రోచ్ఛరణ చేయడం పుణ్యకరం. గర్భిణీలు జాగ్రత్తలు పాటించాలన్న నమ్మకం ఉంది. శరీరానికి శనగపిండి లేదా తిలనూనె రాసుకోవడం శుభప్రదమని చెబుతారు. గ్రహణ వీడిన వెంటనే స్నానం చేయడం అవసరం లేదు, ఉదయం చేయవచ్చు. శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారయి సంపూర్ణ చంద్రగ్రహణం సహజ ఖగోళ సంఘటన మాత్రమే. శాస్త్రీయ ఆసక్తి కలిగినవారు బైనక్యులర్ సహాయంతో 'బ్లడ్ మూన్'ను పరిశీలించవచ్చు.

## ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు వేగవంతం చేయాలి : మంత్రి తుమ్మల

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని :



ఖమ్మం–దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణతో పాటు దక్షిణ భారతదేశానికి గేమ్ చేంజర్‌గా మారబోతోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం ధంసలాపురం వద్ద హైవే నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఆయన పరిశీలించారు. ఆర్ఓబీ, ఎంట్రీ–ఎగ్జిట్ పాయింట్ల వద్ద పనుల పురోగతిని అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. 160 కి.మీ రహదారి పూర్తి అయితే గంటన్నరలో రాజమండ్రి చేరుకోవచ్చు. ఈ రహదారి ఉత్తర–దక్షిణ భారతాన్ని కలుపుతుంది అని మంత్రి తెలిపారు. రైల్వే ఓవర్‌బ్రిడ్జి డిజైన్ ఆలస్యంతో పనులు నిలిచాయని, ధంసలాపురం ఆర్ఓబీని నవంబర్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఖమ్మం–సత్తుపల్లి వరకు సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేస్తే రైతాంగానికి ఎంతో మేలు కలుగుతుందని చెప్పారు. "365 రోజులు హార్వెస్టర్ రాకపోకలు ఉండే ప్రాంతం ఇది. రవాణాకు ఆటంకం రాకుండా సర్వీస్ రోడ్లు తప్పనిసరి" అని అన్నారు. 3,500 కోట్ల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న ఈ రహదారి కొత్త సంవత్సరానికల్లా పూర్తిస్థాయిలో వినియోగానికి రావాలని తుమ్మల సూచించారు. చిన్నచిన్న సమస్యలను కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పీడీ దివ్య, ఆర్అండ్‌బీ ఎస్ఇ యాకోబ్, ఆర్డీవో నర్సింహారావు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
07-09-2025


# ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో దుబాయ్‌ని మార్గదర్శిగా తీసుకుంటాం

**వ్యాపారంగంలో పెట్టుబడులకు దుబాయ్ భూతల స్వర్గం**

**నారెడ్కో తెలంగాణ ఉపాధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

హైటెక్ సిటీలోని అవాసా హెూటల్ లో అమాజా రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక దుబాయ్ ప్రాపర్టీ ఈవెంట్ ను నారెడ్కో తెలంగాణ ఉపాధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ప్రారంభించారు. ప్రసిద్ధ రాజకీయ జ్యోతిష్యశాస్త్రవేత్త, మిత్రుడు డా. వినీత్ భట్ ఆహ్వానం మేరకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిర్మాణ రంగంలో హైదరాబాద్ వాసులు ఇప్పుడు దుబాయి లో కూడా పెట్టుబడులు పెట్టొచ్చు, నిర్మాణరంగంలో రిజిస్ట్రేషన్ లు కూడా ప్రారంభం అయ్యాయని, ప్రపంచానికి నిర్మాణ రంగంలో తలమానికం దుబాయ్ ఉందని, నిర్మాణరంగంలో హైదరాబాద్ కూడా దుబాయ్ తో పోటీపడుతున్నారు. వ్యాపార, నిర్మాణరంగంలో నూతన ఒరవడిలో సృష్టించడంలో దుబాయ్ ముందుంది అన్నారు. ఎగ్జిబిటర్లను కలుసుకొని దుబాయ్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్లలో ఉన్న అవకాశాలు, తాజా గోల్డెన్ వీసా విధానాలు, తెలంగాణ, దుబాయ్ రియల్ ఎస్టేట్ రంగాల పరస్పర అభివృద్ధి గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అమాజా దుబాయ్ ప్రాపర్టీ షో సభ్యులు, జాయెద్ అలీ, సుల్తాన్, మహమ్మద్ అబ్దుల్లా, నౌర్సినే కెబికయే, ఆయా దెర్రాడ్జ్, అబ్దుల్ మజీద్ తెక్కట్, అబాంబ్ యూస్సేఫ్, అమిన్ ఇబ్రహీం, అనిల్ కుమార్ నాయుడు సుంకర, శ్రీరంగం అర్బన్ సిఎఫ్ఓ పులి నాగరాజు, అంబటి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు...

## గంగమ్మ ఒడిలో కి గణపయ్యలు

**విఘ్నేశ్వరుడికి వీడ్కోలు..**



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

జగన్నాథపురం గ్రామంలో వరసిద్ధి వినాయక నవరాత్రుల పాటు విశేష పూజలందుకొని గంగమ్మ ఒడి లోకి చేరుతున్న గణపయ్యకు గ్రామ ప్రజలు కమిటీ సభ్యులు డప్పు చూపులతో కేరింతల తో ఘనంగా వీడ్కోలు పలుకుతూ వినాయక నిమజ్జన శోభాయాత్రలను సంతోషాల మధ్య ప్రశాంతంగా జరుపుకుంటూ గంగమ్మ ఒడికి గణపయ్యను పంపడం జరుగుతుంది.కార్యక్రమానికి చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు బందెల నాగార్జున,మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ వేల్పుల అనిల్ కుమార్, గణేష్ యూత్ పాల్గొనడం జరిగినది..

## కరణం సుధాకర్‌కు నివాళులర్పించిన వాసిరెడ్డి రామనాథం

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని :**



మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన కరణం సుధాకర్‌రావు అనారోగ్యంతో మృతి చెందడం దురదృష్టకరమని ఖమ్మం పార్లమెంటు టిడిపి కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం అన్నారు. సౌమ్యుడు, స్నేహశీలి అయిన సుధాకర్ మరణం తీరని లోటుగా మిగిలిపోయిందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం మృతదేహాన్ని సందర్శించిన వాసిరెడ్డి రామనాథం, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు తేలుకుంట్ల శ్రీనివాస్‌రావు, మాజీ అధ్యక్షుడు నున్న తాజుద్దీన్, గ్రామ అధ్యక్షులు తాళ్లూరి శేషయ్య, మండేపూడి రామకృష్ణ, తాళ్లూరి రాము, ముప్పాళ్ల కోటయ్య, దాసరి లక్ష్మీనరసయ్య, మల్లది సుధాకర్ తదితరులు సుధాకర్ మృతదేహానికి నివాళులర్పించారు.

## పెసర పంట నష్ట వివరాలు నమోదు

**ఏఈ.ఓ కల్యాణి.**



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

చింతకాని మండలంలో గత పది హేను రోజుల నుండి అధిక మొత్తంలో భారీ వర్షాల వల్ల నష్ట పోయిన పెసర రైతులను చిన్నమండవ గ్రామంలో క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించిన ఏఈఓ కల్యాణి.పంట ఎంత మొత్తంలో నష్టం జరిగిందో వివరాలు అడిగి తెలుసుకొని నమోదు చేసుకుంటున్నారు.రైతుల నుండి ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, పాస్ బుక్ జీరాక్స్ లు పంట నమోదు కు అవసరం అని కల్యాణి తెలిపారు. గత వారం రోజుల నుంచి వర్షం, బురదలో కూడా కళ్యాణి పంట నష్ట సర్వే ని నిర్వహించుచున్నారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ సొసైటీ డైరెక్టర్ పర్చుగాని లక్ష్మణ్, మొగిలి గోపయ్య, గుండ్ల మంగారావు, డోకుపర్తి కోటి మరియు రైతులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన మహెూత్సవంలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి....

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ పట్టణ కేంద్రంలోని పద్మశాలి సంఘం గణేష్ మండలి, స్వర్ణకార గణేష్ మండలి వారి గణేష్ నిమజ్జనం మహెూత్సవంలో పాల్గొనిప్రత్యేకపూజలునిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు. అనంతరం గణేష్ శోభాయాత్ర లో భక్తులతో కలసి కోలాటంలో పాల్గొన్న పోచారం. ఈగణేషో భాయాత్రలో బాన్సువాడ పట్టణనాయకులు,ప్రజాప్రతినిధులు, పెద్దఎత్తున భక్తులు, పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపికల ప్రక్రియ పూర్తి



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బాలబాలికల బ్యాడ్మింటన్ గేట్ల ఎంపికల ప్రక్రియ పూర్తయింది. 44వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలుర, బాలికల బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్ల ఎంపికలు నిర్వహించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా బాలుర, బాలికల క్రీడాకారుల ఎంపికలను జిల్లా క్రీడా మైదానంలో నిర్వహించారు. ఈ ఎంపికలకు ముఖ్యఅతిథిగా జిల్లా వ్యాయమ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టీ. విద్యాసాగర్ రెడ్డి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని ఎంపికలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ సంఘ అధ్యక్షుడు మానస గణేష్, ప్రధాన కార్యదర్శి శ్యామ్, బాల్ బ్యాట్మెంటన్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడకు గుర్తింపు తీసుకువస్తూ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను జిల్లాలో నిర్వహిస్తూ బాల్ బ్యాట్మెంటన్ క్రీడలో జిల్లాను ఉన్నత స్థాయిలో నిలపడంలో కృషి చేస్తున్నందుకు బాల్ బ్యాడ్మింటన్ సంఘ బాధ్యులను అభినందించారు. క్రీడాకారులు జరగబోయే రాష్ట్ర స్థాయి క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు తెలిపారు. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్ మాట్లాడుతూ బాల్ బ్యాడ్మింటన్ క్రీడకు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా జిల్లా సంఘం కృషి చేస్తుందని రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పథకాలు సాధిస్తుందని తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లాలో జరిగిన 71 తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ పోటీల్లో మహిళా జట్టు తృతీయ స్థానంలో నిలిచిందని తెలిపారు. జిల్లా బాల్ బ్యాట్మెంటన్ సంఘం ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డిని శాలువతో సన్మానించారు. అదేవిధంగా యువ ప్రీమియర్ లీగ్ కబడ్డీ పోటీలలో శాతవాహన టీంకు కోచ్ గా వ్యవహరించిన డి వై ఎస్ ఓ కబడ్డీ కోచ్ ప్రశాంత్ ను సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించి తుది జట్టును ఎంపిక చేయడం జరుగుతుందని కార్యదర్శి శ్యామ్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జాఫర్ గాడ్, జనగాం జిల్లాలో జరిగే 44వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలుర, బాలికల బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు జిల్లా జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తారన్నారు. ఎంపిక కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేష్, కార్యవర్గం సభ్యులు భాగ్యశ్రీ, సీనియర్ క్రీడాకారులు ఆనంద్, కార్తిక్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ధ్వంసం ఘటనపై మండిపడిన సంఘ నాయకులు

**టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ :**

ఇబ్రహీంపేట్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలు ధ్వంసం కావడంపై అంబేద్కర్ సంఘం డివిజన్ నాయకులు తీవ్రంగా స్పందించారు. శనివారం గ్రామాన్ని సందర్శించిన నాయకులు విగ్రహాన్ని పరిశీలించి, గ్రామ పెద్దలు, సంఘ సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు. "విగ్రహాలపై దాడులు అతి మూరత్వం.. ఇలాంటి చర్యలను సమాజం ఎప్పటికీ క్షమించదు" అని నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వం ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు బంగారు మైసయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎన్. నర్సింలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు గైని రవి, డివిజన్ ఉపాధ్యక్షుడు మన్నె చిన్న సాయిలు, బోర్లం మాలమహానాడు అధ్యక్షుడు డాక్టర్ సాయిలు, సంఘ నాయకులు పర్మెల సాయిలు, మాదరి శివయ్య, చెట్లూరి పెద్ద సాయిలు, బేగరి మొగులయ్య, చెట్లూరి చిన్న సాయిలు, పోతురాజు జులయ్య, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## స్థానిక పోరుకు ఓటర్ జాబితా సిద్ధం

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితాలను సిద్ధం చేస్తున్నట్లు బిక్కనూర్ ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, చెప్పారు .శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన ఓటర్ జాబితాలను సిద్ధం చేశారు. గ్రామాల వారిగా ఓటర్ జాబితాను ఆయా గ్రామ గ్రామపంచాయతీల్లో, అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు

## నేడు సిద్ధ రామేశ్వర ఆలయం మూసివేత

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



బిక్కనూరు మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశిగా పిలవబడే శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయాన్ని ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం ఉదయం వరకు మూసివేస్తున్నట్లు ప్రధాన అర్చకుడు కొడకండ్ల రామగిరి చర్మ చెప్పారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. చంద్రగ్రహణం కారణంగా ఆలయాన్ని మూసి ఉంచడం జరుగుతుందని, సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయాన్ని తీరుస్తామని చెప్పారు.

## అంబేద్కర్ విగ్రహ ధ్వంసం.. ఘటనపై కఠిన చర్యలు : డీఎస్పీ

**టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ :**



ఇబ్రహీంపేట్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంలోని చూపుడు వేలు గుర్తు తెలియని వ్యక్తులు విరగొట్టిన ఘటనపై కఠిన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయనను కలిసిన లిలిబాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం, ఇబ్రహీంపేట్ మాలమహానాడు నాయకులులిలి ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు."ఈ ఘటనలో ఎవరైనా వ్యక్తులు పాలుపంచుకున్నట్లు ఎంక్వయిరీలో తేలితే, వారిపై లిరౌడీ షీట్‌లి ఓపెన్ చేసి చర్యలు తీసుకుంటాం" అని డీఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం మాలమహానాడు నాయకులు దుర్కి మైసయ్య, ప్రశాంత్ కుమార్, మన్నె చిన్న సాయిలు, మల్లూరు సాయిలు, గున్న సాయిలు, డాక్టర్ బేగరి సాయిలు, పోతురాజు సాయిలు, చెట్లూరి పెద్ద సాయిలు, బేగరి మొగులయ్య, సి.హెచ్. చిన్న సాయిలు, పోతురాజు జలయ్య తదితరులున్నారు.

## చంద్రగ్రహణం కారణంగా ఆలయాలు మూసివేత

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

నేడు ఏర్పడనున్న చంద్రగ్రహణం కారణంగా,బోధన్ నియోజకవర్గంలోని ఎడపల్లి, రెంజల్, నవీపేట్ మండలాల్లోని పలు ఆలయాలు మూసివేయబడ నున్నాయని ఆలయ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు, ఆదివారం ఉదయం 11:25 గంటల నుండి సోమవారం ఉదయం 7గంటల వరకు ఆలయ ద్వారాలు మూసి ఉంటాయని,ఈ సమయంలో ఎలాంటి పూజలు, ఆర్జిత సేవలు నిర్వహించబడవని తెలిపారు. సోమవారం, ఉదయం 7గంటల తర్వాత ఆలయాలను సంప్రోక్షణ, అభిషేకం,నివేదన వంటి పూజల అనంతరం తిరిగి తెరవనున్నారు. సోమవారం ఉదయం 9 గంటల నుండి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, ఆర్జిత సేవలు యథావిధిగా ప్రారంభమవు తాయని వారు తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

ఆదివారం,
07-09-2025



# తెలంగాణ జాగృతిలో బీసీ నాయకుల చేరిక

## బీసీ రిజర్వేషన్ల సాధనపై కవిత సమాలోచనలు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణలో పలువురు బీసీ నాయకులు చేరారు. బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి కండువాలు కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. 2001 నుంచి కేసీఆర్ వెంట తెలంగాణ ఉద్యమంలో కలిసి నడిచిన జీహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్ గోపు సదానందం, సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోల శ్రీనివాస్, అరెకటిక సంఘం సురేందర్ తమ అనుచరులతో కలిసి జాగృతిలో చేరారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కల్వకుంట్ల కవిత చేస్తున్న కృషిని గుర్తించే తాము జాగృతిలో చేరుతున్నామని వారు ప్రకటించారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదని వారు పేర్కొన్నారు.

## 42 శాతం రిజర్వేషపన్ల సాధన కోసం సమాలోచనలు

42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం పలువురు బీసీ సంఘాల నాయకులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమావేశమయ్యారు. శనివారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో వివిధ బీసీ సంఘాల నాయకులతో ఆమె సమాలోచనలు జరిపారు. ఈ



సందర్భంగా కవిత మాట్లాడుతూ.., కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయకుండానే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ఉందని, అదే జరిగితే ఈ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ జాగృతి, బీసీ సమాజం ఒత్తిడికి తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్ లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ బిల్లులు పాస్ చేసిందే తప్ప వాటికి రాష్ట్రపతి ఆమోదం కోసం చిన్న ప్రయత్నం కూడా చేయలేదన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షం తీసుకెళ్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చి మాట తప్పిందన్నారు. కేంద్రం వద్ద బిల్లులు పెండింగ్ లో ఉండగానే రాష్ట్ర కేబినెట్ రిజర్వేషన్ల పెంపునకు చట్ట సవరణ చేస్తున్నట్టుగా ప్రకటించి ఆ ప్రతిపాదనలు గవర్నర్ కు పంపిందన్నారు. అటు కేంద్రం, ఇటు గవర్నర్ ను కలిసి రిజర్వేషన్లు సాధించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కనీస ప్రయత్నాలు చేయలేదన్నారు. రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను, కేంద్రం, కేబినెట్ తీర్మానాన్ని గవర్నర్ తొక్కిపెట్టినా న్యాయపోరాటం చేసి ఒత్తిడి తెచ్చే ప్రయత్నమేది చేయలేదన్నారు. బీసీలను మభ్యపెట్టేందుకు ఇటీవల అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి చట్ట సవరణ పేరుతో మళ్లీ మోసపూరిత రాజకీయాలకు తెరతీసిందన్నారు. స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. రిజర్వేషన్ల సాధన కోసం బీసీ నాయకులు, వివిధ కులాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి కార్యచరణ ప్రకటిస్తామన్నారు.

## కుంకుమార్చన, అన్నదానంలో పాల్గొన్న కార్పొరేటర్ రోజా దేవి రంగారావు..



**టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లో చైతన్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆర్కే స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమం , కూకట్ పల్లి లోని పాత శివాలయం లో నిమజ్జన కార్యక్రమం, సుమిత్రానగర్ లోని శ్రీరామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ,భాస్కర అపార్ట్మెంట్స్, రామకృష్ణ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో స్వామి వారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో స్థానికులతో కలిసి పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ కార్యక్రమములో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్థానిక వాసులు పాలుగొన్నారు..

## ఐడిఎల్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..



**టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి**

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఐడిఎల్ రంగదాముని చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే దాదాపు 14 వేలు విగ్రహాల నిమజ్జనం పూర్తయిందని అత్యధికంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని గణేష్ నిమజ్జనాలు బోయిన్ పల్లి చెరువు, రంగదాము చెరువు వద్ద జరుగుతాయని ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని.. అధికారులకు కూడా ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, మంచినీరు, విద్యుత్ ,క్రేన్లు సంబంధించి ఏర్పాట్ల నిరంతరం పర్యవేక్షించాలని సూచించామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా.. మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు.. అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు..

## రుద్రూర్ లోని శ్రీ సిద్ధి సార్వజనిక్ గణపయ్యను దర్శించుకున్న మానాల మోహన్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / రుద్రూర్**

రుద్రూర్ లోని శ్రీ సిద్ధి సార్వజనిక్ గణేష్ మండలి వినాయక ప్రతిష్టాపన 75 సంవత్సరాల వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వినాయకుడిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్, రుద్రూర్ మండల అధ్యక్షులు అరుణ్, మోస్ర మండల అధ్యక్షులు లక్ష్మణ్, పోతంగల మండల అధ్యక్షులు శంకర్, మాజీ ఎంపీపీ



## జగద్గిరిగుట్ట సిఐ కె.నరసింహతో కలసి గణపతి పూజలో పాల్గొన్న దొడ్ల వెంకటేష్



**టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి**

వినాయక చవితి సంధర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జగద్గిరిగుట్ట సి.ఐ కె.నరసింహ తో కలిసి డివిజన్ పరిధిలోని మాధవి నగర్ కాలనీ లో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సందర్శించి, గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి వారి చేతులమీదుగా భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు, భక్తులు, మహిళలు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణేశ్ నిమజ్జనం

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



జహీరాబాద్ అల్గోల్‌లో ఛత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడి నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేసి గ్రామ ప్రజలందరి ఆయురారోగ్యాలను కోరుకున్నారు. తదుపరి లడ్డూ వేలం పాటలో ఉత్సాహభరితంగా పాల్గొన్న గ్రామస్తుల మధ్య పోటీ నెలకొంది. చివరికి శివారెడ్డి రూ.80 వేలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. గత సంవత్సరం కూడా ఆయనే లడ్డూ దక్కించుకోవడం విశేషం. మరొక లడ్డూ కొత్లాపూర్ గ్రామానికి చెందిన రవీందర్ రెడ్డి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ“మన గ్రామ గణనాథుడి మహిమలతో ఈ లడ్డూ పొందినవారికి మంచి జరుగుతుందని విశ్వాసం. మా గ్రామానికి విచ్చేసి పాల్గొన్నందుకు ఆనందంగా ఉంది” అని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా శక్తి టీం మహిళలు నృత్యాలతో ఆకట్టుకోగా, పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మైమరిపించాయి. పెద్దలు ఆటపాటలతో సందడి చేశారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విఘ్నేశ్వరుని నిమజ్జన పూజలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ్ కుమార్...



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ నవ యువక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు గున్నాల వినోద్ కుమార్, తూము వినయ్ కుమార్, తూము నర్సింగరావు,తూమ్ శ్రీనివాస్, ఎస్ బాబురావు, తూము శ్యామ్ ఆహ్వానం మేరకు భారీ గణనాథుని నిమజ్జన పూజా కార్యక్రమానికి జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు వేముల మహేష్, పండుగ సూర్య,పోలేబోయిన శ్రీనివాస్, గడ్డం వీర, పులగం సుబ్బు, కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు...

## గణేష్ నిమజ్జనంలో డీజేసీజ్..

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

గణేష్ నిమజ్జనం సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా డీజేని ఉపయోగించారని ఎడపల్లి పోలీసులు ఒక డీజేను సీజ్ చేశారు. ఈ ఘటన మండలంలోని మంగళ్ పహాడ్ గ్రామంలో శనివారం జరిగింది. గణేష్ నిమజ్జనం ఊరేగింపుల్లో డీజేలు ఉపయోగించకూడదని పోలీసులు ముందుగానే హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా అధిక శబ్దాలతో డీజేను వాడినట్టు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో, పోలీసులు ఆ డీజే వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా నిఘా ఉంచుతామని పోలీసులు స్పష్టం చేశారు.

## పల్నాటి గంగాధర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ధన్పాల్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



నిజామాబాద్ నగరంలోని కోటగల్లి 25వ డివిజన్ సీనియర్ నాయకుడు పల్నాటి గంగాధర్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గంగాధర్ పార్టీకి, సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసారు. వారి మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. గంగాధర్ కుటుంబం మొత్తం పార్టీకి సేవచేస్తూ వస్తుందన్నారు. గంగాధర్ తనయుడు బీజేవైఎం రాష్ట్ర కార్య వర్గసభ్యులు పల్నాటి కార్తీక్ సైతం క్రియాశీలకంగా వ్యవహారిస్తున్నారని, వారికీ వారి కుటుంబ సభ్యులకు పార్టీ నాయకత్వం, తాను ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, మండల అధ్యక్షులు కిషోర్, నాయకులు గుండ సంతోష్, సతీష్, రవి, పవన్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

## నగర పాలక సంస్థ కార్యాలయం సందర్శించిన కలెక్టర్

**టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయాన్ని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి శనివారం సందర్శించారు. కార్పోరేషన్ లోని వివిధ విభాగాల పనితీరు గురించి కమిషనర్ దిలీప్ కుమార్ తో సమీక్షించారు. నగర పాలక సంస్థ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

# బాధ్యత, భవిష్యత్తును పరిచయం చేసేదే గురువులు

## రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది యల్. గోపాల్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



భావితరాలకు పాఠశాలలో బాధ్యత భవిష్యత్తును పరిచయం చేసేది పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిస్తున్న గురువులే అని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది యల్. గోపాల్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో స్థానిక బోధన బస్టాండ్ లో గల బర్కత్పురాలో రోటరీ కార్యాలయంలో జిల్లాల్లోని ప్రముఖమైన ఉపాధ్యాయులను గుర్తించి వారిని ఘనంగా సత్కరించడం జరిగినదని అధ్యక్షుడు శ్యామ్ సుందర్ అగర్వాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది యల్. గోపాల్ రెడ్డి హాజరై సందర్శకులను ఉద్దేశించి మాట్లాడుతూ పాత నానుడి అయిన గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర గురుత్సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవే నమః ఇది ఎంత నిజమో అనే దానికి ప్రత్యక్ష ఉదాహరణ నేటి ఉపాధ్యాయులు మరియు వేదికపై ఉన్న ప్రముఖుల అందరిని ఆనాటి రోజుల నుండి గురువులను దైవంగా భావించి వారు చూపెట్టిన భవిష్యత్తులో అడుగులు వేస్తూ ప్రముఖ స్థానాలను ఒక యువశం చేసుకున్నారన్నారు. రానున్న రోజులలో ఎంత టెక్నాలజీ వచ్చినా కానీ గురువులు చూపే దారులే మనము జీవితం వైపు ముందుకు నడిపిస్తాయని, అధునాతయుగంలో ఉన్నటువంటి డిజిటల్ ను నేర్చుకుంటూ ప్రత్యక్షంగా గురువుల బోధన కూడా చాలా అవసరమని గురువులు క్రమశిక్షణ బాధ్యత భవిష్యత్తును చూపెడతానని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జక్రంపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుధారాణి, ఆర్మూర్ మోడల్ స్కూల్, ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఏవీఎస్ శర్మ, గవర్నమెంట్ హై స్కూల్ ఉర్దూ మీడియం వాటర్ ట్యాంక్ ప్రధానోపాధ్యాయురాలు టి. మాధవి, గుపన్పల్లి గణిత శాస్త్ర ఉపాధ్యాయులు జయాసాగర్, మాణిక్ భవన్ స్కూల్ ఎక్సెలెంట్స్ ప్రధానోపాధ్యాయులు శ్వేత, హరిచరణ్ హిందీ విద్యాలయ హిందీ పండిత్ ప్రగ్యా శర్మ, రావోజీ సంఘం పాఠశాల తెలుగు పండిత్ సత్యమని లకు ఘనంగా ప్రశంస పత్రాలు, శాలువాలతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోవింద్ ఝువర్, కోశాధికారి జుగల్ జాజు, కార్యనిర్వహణ అధికారి గోపాల్ సోని, డైరెక్టర్ రాజ్కుమార్ సుబేదార్, సభ్యులు ఆకుల అశోక్, వి. శ్రీనివాసరావు, విజయరావ్, జ్ఞాన ప్రకాష్, డాక్టర్ హరీష్ స్వామి, డాక్టర్ అంకిత్ అగర్వాల్, సన్మాన గ్రహీతుల కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం, 07-09-2025



# ఎడపల్లి మండలంలో ఘనంగా గణనాథుని నిమజ్జన శోభాయాత్ర...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం వినాయక నిమజ్జన శోభాయాత్ర అత్యంత వైభవంగా, శోభాయమానంగా కొనసాగింది. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణనాథులను కొన్ని గ్రామాల్లో గురువారం నిమజ్జనం చేశారు. ఈ మేరకు పదకొండవ రోజున కూడా అనేక గ్రామాలలో నిమజ్జనోత్సవాలు ఘనంగా జరిగాయి. నిమజ్జనం సందర్భంగా రథాలను పూలమాలలు, విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. ఈ రథాలపై కొలువుదీరిన వినాయక విగ్రహాలతో శోభాయాత్ర గ్రామాల వీధుల్లో ఊరేగుతూ ముందుకు సాగింది. ఊరేగింపు ముందు యువకులు, పిల్లలు చేసిన నృత్యాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## అన్నదానాలు, లడ్డూ వేలం పాటలు...

నిమజ్జనానికి ముందు ఆయా గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు, లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. భక్తులు లడ్డూ వేలం పాటల్లో ఉత్సాహంగా పాల్గొని పోటీపడి లడ్డూలను దక్కించుకున్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని వీరభద్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుని లడ్డును శనివారం వేలం వేయగా వేలం పాట పోటాపోటీగా సాగింది. ఈ మేరకు గ్రామానికి చెందిన నడిపి సాయిలు అనే వ్యక్తి రూ. 42501 లకు లడ్డును దక్కించుకొన్నారు. అలాగే గణనాథుని మెడలో హారాన్ని సైతం వేలం వేయగా అదే గ్రామానికి చెందిన నడిపి గంగాధర్ అనే వ్యక్తి వేలం పాటలో రూ. 17.001లకు దక్కించుకొన్నారు. ఈ సందర్భంగా మండపం నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి లడ్డు ను, హారాన్ని వారికి అందజేశారు. ఈ ఉత్సవాల్లో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు, రెవెన్యూ సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.



## కట్టుదిట్టమైన భద్రత...

వినాయక నిమజ్జన ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ముత్యాల రమ ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ శోభాయాత్ర శనివారం రాత్రి మొదలై ఆదివారం ఉదయం వరకు కొనసాగింది.

## నిమజ్జనం కార్యక్రమాలు కొనసాగిన గ్రామాలు...

ఎడపల్లి పాతగ్రామం, బ్రాహ్మణపల్లి, అంబం, ఠాణాకలాన్, కుర్ణపల్లి, మంగల్ పహాడ్, భాపునగర్, ఎమ్మేస్సిఫారం, జైతాపూర్, నెహ్రూనగర్ తదితర గ్రామాల్లోని గణపతులను ఆయా గ్రామాల్లోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. కొందరు నిమజ్జనం కోసం బాసరలోని గోదావరి నదికి వెళ్లారు. ఈ ఉత్సవాలు మండలవ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి.



# మహేష్ కుమార్ గౌడ్ కలిసిన ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యాల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేటు కాలేజీల నూతన కార్యవర్గం ఏర్పాటు అయ్యింది. అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరాల సుధాకర్, కోశాధికారి శ్రీనివాస్ రాజు, ఉపాధ్యక్షులు అరుణ్ రెడ్డి, హకీం తదితరులు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను నిజామాబాద్ నగరంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తమ సహకారం ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ సూర్యప్రకాశ్ రెడ్డి, దత్తు, గిరి, అనిల్, దేవారెడ్డి, శంకర్, రాజేశ్వర్, నవీన్, షకీల్, లక్ష్మారెడ్డి, దేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక శోభాయాత్ర ప్రారంభించిన టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ నగరంలోని దుబ్బా లో సార్వజనిక్ వినాయక శోభాయాత్రలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. శోభాయాత్ర రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆగయ్య చౌరస్తాలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహ శోభయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ, కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి, పోలీసు కమిషనర్ సాయి చైతన్య, రైతు కమిషన్ మెంబర్ గడుగు గంగాధర్, ఉర్దూ అకాడమి చైర్మెన్ తాహెర్బిన్ ఆమ్దాన్, డీసీసీ మానాల మోహన్ రెడ్డి, నూడా చైర్మెన్ కేశ్ వేణు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దేగాం జెడ్‌పిహెచ్‌ఎస్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / ఆర్మూర్



ఆర్మూర్ మండలం దేగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయుడు, విద్యా కమిటీ సభ్యులు కలసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉత్తమ సమాజ నిర్మాణానికి, దేగాం ఉన్నత ఉపాధ్యాయులు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. అంకితభావంతో విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను గ్రామంలోని విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు బున్ని రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకొని, చక్కగా చదువుకొని, జీవిత లక్ష్యాలను సాధించే దిశలో ముందుకు వెళ్లాలన్నారు. అదేవిధంగా తల్లి తండ్రులకు, గ్రామానికి, దేశానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరినీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బున్ని రాజేందర్, విద్యా కమిటీ సభ్యులు సుదర్శన్, రమేశ్, ఉపాధ్యాయులు ఇందుమతి, రాజ్ నారాయణ, శ్రీధర్, సుమతి, నరేందర్, శ్రీనివాస్, నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిమజ్జన విధుల్లో ఎన్సిసి కెడెట్స్




టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పట్టణంలో శనివారం జరుగుతున్న వినాయక నిమజ్జన కార్యక్రమాల్లో భాగంగా దుబ్బ ప్రాంతం నుంచి వినాయక నగర్ బావి వరకు జరిగే వినాయక రథయాత్ర బందోబస్తు విధుల్లో 12 తెలంగాణ ఎన్సిసి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ విష్ణు పి. నాయర్ ఆదేశాల మేరకు ఎన్.సి.సి. అధికారులు లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. రామస్వామి, క్యాప్టెన్ రాజేశ్వర్, ఎన్.సి.సి. కెడెట్స్ పాల్గొన్నారు.

# పోలీస్ శ్రీ ఓం గణేష్ మండలి వద్ద పూజలు నిర్వహించిన పోలీస్ కమిషనర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్ యందు ఏర్పాటు చేసిన శ్రీ ఓం గణేష్ మండలి వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు. ఈ పూజా కార్యక్రమంలో నిజామాబాద్ ఆదనపు డీసీపీ (అడ్మిన్ ) జి. బస్వారెడ్డి, నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, శేఖర్ బాబు, తిరుపతి, సతీష్, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా విద్యాశాఖ అధికారిని సన్మానించిన డాక్టర్ సిద్దయ్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పార్థీ అశోక్ను స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్ధయ్య ఘనంగా సన్మానించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజును పురస్కరించుకొని నిజామాబాద్ పట్టణంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ అశోక్ ను శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎస్కే రసూల్ బి, ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాదు జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిజామాబాదు నగరంలోని డాక్టర్ దేవిదాస్ భవన్ లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిద ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న 74 మంది ఉపాద్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షుడు దీకొండ యాదగిరి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర మరవరానిదన్నారు. నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు బిజ్జు దత్తాద్రి,వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు, ఉపాద్యక్షులు పెంద్యాల జీవన్, సహాయ కార్యదర్శి మెరుగు లక్ష్మీనారాయణ, నిర్వహణ అద్యక్షులు పిట్ల గణేష్, కార్యదర్శి చింతల గంగాదాస్, చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బింగి ధరంవీర్, జిల్లా కార్యదర్శి మెరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద హనుమాన్ దేవాలయంలో వినాయకుని దర్శించిన ఆగ్రో చైర్మన్ కాసుల



టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ:

వినాయక నవరాత్రుల చివరి రోజు బాన్సువాడ పట్టణ కేంద్రంలోని పెద్ద హనుమాన్ దేవాలయంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాన్ని ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని వినాయకుని ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ నార్ల రవీందర్, మాజీ జెడ్పీటీసీ గోపాల్ రెడ్డి, సురేష్, మాజీ ఎంపీపీ ఎజాజ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖాలేఖ్, ఆత్మ కమిటీ అధ్యక్షుడు మోహన్ నాయక్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు అఫ్రోజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హకీమ్, సయ్యద్ ఇలియాస్ అలీ, మొహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



లయన్స్ క్లబ్ ఆఫ్ నేత ఆద్వర్యంలో శనివారం నిజామాబాదు నగరంలోని శ్రీ పద్మశాలి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన 15 మంది ఉపాద్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాద్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి దీకొండ యాదగిరి, రీజియన్ కో ఆర్డినేటర్ నాగేశ్వరరావు, అధ్యక్ష కార్యదర్శులు హీరమల్ల విష్ణు, దర్మరాజు, కోశాధికారి రవీందర్, పూర్వాద్యక్షులు పుల్గం హన్మాండ్లు, చింతల గంగాదాస్, పద్మశాలి ఉన్నత పాఠశాల అధ్యక్ష కార్యదర్శులు అవదూత విఠల్, చిలుక వెంకటేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ నేత ప్రతినిధులు లింగం, మురళి, దేవిదాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్కార్ యూత్ చేయూత



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి. మాదాపూర్ గ్రామానికి చెందిన ఆస్కార్ యూత్ సభ్యులు చేయూతనిచ్చి మంచి మనసు చాటుకున్నారు. 12,500 నగతు నెలకు నిత్యవసర వస్తువులు అందించారు. మాదాపూర్ గ్రామానికి చెందిన పర్సోల్ల సత్తెమ్మ అనారోగ్యం క్యాన్సర్ వ్యాధితో ఇటీవల మృతి చెందింది. మృతురాలి భర్త గల్ఫ్ దేశానికి బతుకదెరువుకోసం వెల్లి కనిపించకుండపోయాడు. వారికి ఇరువురు కుమారులు. వారిది నిరుపేద కుటుంబం.ఆ కుటుంబాన్ని ఆస్కార్ యూత్ సభ్యుల ఆదుకొనడంతో, గ్రామస్తులు ఆస్కార్ యూత్ సభ్యులను అభినందించారు. చేయూతనిచ్చిన సభ్యులలో రాజు,సుమన్,సతీష్, రాజేందర్ తదితరులు ఉన్నారు.





# ఇండియా కూటమిలో ధీమా

(మొదటి పేజీ తరువాయి)..

ఆంధ్రప్రదేశ్ కు చెందిన టిడిపి జనసేన లో నిరాశ, ఉత్తర ప్రదేశ్ అప్నాదల్, ఆర్ ఎల్ డి వర్గానికి తగ్గిన ప్రాధాన్యత, ఈశాన్య రాష్ట్రాలకు చెందిన ఏజిపి, ఎన్‌పిఎఫ్ పార్టీ ఎంపీల పట్ల దురుసు ప్రవర్తన, వారి స్థానిక సమస్యలను గుజరాత్ లాబీ పెద్ద 11 సంవత్సరాలుగా విస్మరించి క్రాస్ ఓటింగ్ భయంతో ఉపరాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా డిప్లమసి, బుజ్జగింపులు, తమ కదలికలపై నిఘా ఏంటని వారికి వారే ప్రశ్నించుకుంటున్నట్లు, విశ్వసనీయ సమాచారమని అండ్ తెలిపారు. ఇంతకాలం గుజరాత్ లాబీతో భయపడ్డ వీరు వారిలో పార్లమెంట్ క్లబ్ ఎన్నిక ధైర్యాన్ని నింపిందని, ఆ ధైర్యంతోనే జరగబోవు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వారి తడాఖా చూపబోతున్నట్లు సమాచారం అని పార్లమెంట్ సభ్యులు సామల కిరణ్ కుమార్ రెడ్డి భీమా వ్యక్తపరిచారు. భారతదేశ వ్యాప్తం గా అనేక రాష్ట్రాల్లో భారీ వర్షాలు ఆయా రాష్ట్రాల జనజీవన స్రవంతిని అసలా కుతలం చేసిందని, అనేక ప్రాంతాలు జలమయం అయ్యా యని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఇటువంటి హృదయ విదారక పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలను ఆదుకునేందుకు, పీఎం రిలీఫ్ ఫండ్, సీఎం కేర్ ఫండ్ నుండి నిధులు మంజూరు చేసి సహాయక చర్యలు చేపట్టి అయ్యా రాష్ట్రాల ప్రజలను ఆదుకోవచ్చుకదా ఆని ఆయన ప్రశ్నించారు. ఎన్డీఏ కూటమి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ఓట్ చోరీ తో వారిలో నెలకొని ఉన్న డొల్లతనం బయటపడిందని, బిజెపి అనుసరిస్తున్న కుతంత్రాలను ఐక్యమత్యంగా ఎదుర్కొంటున్న ఇండియా కూటమి లో మనోబలం పెరిగిందని ఎంపీ చామల కిరణ్ కుమార్



రెడ్డి ధీమా వ్యక్తపరిచారు. ఏదేమైనా 9 తారీఖున జరిగే ఉపరాష్ట్రపతి ఎన్నికలు ఎన్డీఏ కుటమీకి ఇండియా కూటమి చుక్కలు చూపించ బోనున్నదని ఆయన ధీమా వ్యక్తపరిచారు.

## అంగరంగ వైభవంగా నిమజ్జనోత్సవం

(మొదటి పేజీ తరువాయి)..

ఆదివారం ఉదయం వరకూ నిమజ్జన ప్రక్రియ కొనసాగనుంది. అయితే, డీజేలకు అనుమతిలేదంటూ పోలీసులు చెప్పినా.. గుండెలు అదిరే మైక్ సౌండ్స్ ఆగలేదు.

### ఆకస్మికంగా ట్యాంక్‌బండ్‌కు సీఎం

వినాయక నిమజ్జనం నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆకస్మికంగా ట్యాంక్‌బండ్‌కు వచ్చి గణేష్ నిమజ్జనాలను పరిశీలించారు. ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్వయంగా సీఎం ట్యాంక్‌బండ్‌కు చేరుకుని భద్రతా ఏర్పాటను పరిశీలించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని నేరుగా జనాన్ని అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సాధారణ వ్యక్తిగా వచ్చిన సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు వెంటనే భద్రతా చర్యలను పటిష్టం చేశారు. ప్రజలకు అభివాదం చేస్తూ సీఎం ముందుకు కదిలారు. అత్యంత తక్కువ సంఖ్యలో భద్రత సిబ్బందితో మూడు కార్ల ఎస్కార్ట్‌తో సీఎం ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉ



ండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. విగ్రహాల నిర్వాహకులు, ప్రజలు అధికారులకు సహకరించాలని సూచించారు. ఉత్సవ సమితి వేదికపైకి ఎక్కి గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు.

### ప్రశాంతంగా ఖైరతాబాద్ విశ్వమహాగణపతి నిమజ్జనం

ఖైరతాబాద్ 69 అడుగుల మహాగణేశ్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. శోభాయాత్ర, నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు మొదలైన శోభాయాత్ర రాజ్‌ధూత్ హౌటల్, టెలిఫోన్ భవన్, సెక్రటేరియేట్ మీదుగా 12 గంటలకు ట్యాంక్ బండ్‌కు చేరుకుంది. 1:30 గంటలకు ఎన్టీఆర్ మార్గ్‌లోని నాలుగో నెంబర్ (బాహుబలి క్రేయిన్) క్రేయిన్ సహాయంతో నిమజ్జనం చేశారు. క్రేన్ నెం.12 వద్ద బాలాపూర్ గణపతిని నిమజ్జనం చేశారు. ఆదివారం ఉదయం వరకు నిమజ్జనం ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని పోలీసులు తెలిపారు.

## అంగరంగ వైభవంగా గణనాధుని శోభాయాత్ర...



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

బోధన్ పట్టణంలోని సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో గణనాథుని శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ చక్రేశ్వర శివ మందిరం నుండి శనివారం మధ్యాహ్నం ప్రారంభమైన సార్వజనిక్ గణేష్ నిమజ్జన శోభాయాత్రను ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ శర్మ వేద మంత్రోచ్చరణల నడుమ గణనాధునికి పూజలు నిర్వహించి శోభాయాత్ర కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక రథంలో గణనాధున్ని ప్రతిష్టించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన సబ్ కలెక్టర్ వికాస్ మహతో చేతుల మీదుగా ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్రను ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తో కలిసి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విచ్చేసి వినాయకునికి ప్రత్యేక పూజలు చేపట్టి శోభాయాత్రలో పాల్గొన్నారు.శోభాయాత్రకు ముందు 11 రోజుల పాటు ఘనంగా పూజలందుకున్న వినాయకుడి లడ్డూ వేలం పాట నిర్వహించారు.వేలంలో ప్రమోద్ కథం 51వేల కు లడ్డును దక్కించుకున్నారు. గణనాధులను పాత బోధన్ లోని పుర వీధుల గుండా ఊరేగించారు.మహిళలు మంగళ హారతులతో, కోలాటాలతో గణనాధులకు స్వాగతం పలికారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఊరేగింపులో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏసీపీ శ్రీనివాస్, సీఐ వెంకటనారాయణ ల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ విఠల్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూము శరత్ రెడ్డి, అంకు దాము, వీడీసీ అధ్యక్ష, కార్యదర్శులు గంగాధర్ రావు పట్వారి, బీర్కూర్ శంకర్,కోశాధికారి గమరపేట శ్రీను, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాసుల శ్రీను,ప్రధాన కార్యదర్శి సందీప్,కోశాధికారి నంద్యాల శ్యామ్,కమిటీ సభ్యులు సింగం రాములు యాదవ్,కర్నె హన్మంతరావు,శంకర్ రెడ్డి,రుద్రసత్యం,ఇరపురం పోశెట్టి,ఉద్మీర్ సాయిలు,ఎంబెల్లి గంగాధర్,గుండెడి రాములు,సంగ్రామ్,రాజు,కిరణ్,పవన్ కుమార్,గ్రామ పెద్దలు,భక్తులు తదితరులు ఉన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన కూనీపూర్ రాజారెడ్డిని ఘనంగా సన్మానం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**




వర్ని మండలం శ్రీనగర్ గ్రామానికి చెందిన డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా, ఆయనతో పదవ తరగతి చదువుకున్న సహచర మిత్రబృందం శనివారం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో సురేందర్, సుబ్రహ్మణ్యం, సూర్య, డా. అహ్మద్, మల్లేష్, శ్రీనివాస్, కిషోర్, శ్రీధర్, ఐ. సాయిలు, సురేష్, మోహన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలను దర్శించిన మాజీ ఎంపిటిసి శ్రావణి దేవేందర్ రెడ్డి







**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో శుక్రవారం రాత్రి వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా, మున్నూరు కాపు సంఘంలో గణనాధుని దర్శించి, సంఘం కార్యవర్గ సభ్యుల సన్మానం పొందారు. తదుపరి, మాల సంఘం ఆధ్వర్యంలో ధర్మశాలలో వినాయకుని దర్శించి కొబ్బరి కాయ కొట్టి శోభాయాత్ర ప్రారంభించారు. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో లడ్డూ వేలంపాటలో పాల్గొని, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో లడ్డూ వేలం పాటను విజయవంతంగా పూర్తి చేశారు.ముందుగా గురువారం సాయంత్రం ఎల్లమ్మ గుడివద్ద శ్రీ వెంకటేశ్వర యూత్ గణేష్ మండలిని దర్శించి ఆ విఘ్నేశ్వరుని ఆశీర్వాదం పొందిన మాజీ ఎంపిటిసి పెద్దప్పట్ల శ్రావణి దేవేందర్ రెడ్డి కార్యక్రమంలో గ్రామస్తులు, యూత్ సభ్యులు, మండపం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపాక రైతు గళం- త్రిబుల్ ఆర్ రహదారికి వ్యతిరేకం

**సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని పుట్టపాక గ్రామరెవిన్యూ పరిధి మీదుగా ప్రతిపాదిత ఆర్.ఆర్ ఆర్ (ప్రాంతీయ రింగ్ రోడ్డు) అలైన్‌మెంట్‌కు వ్యతిరేకంగా రైతులు మరియు రైతు సంఘాల నాయకులు రాస్తా రోక చేశారు. ప్రస్తుత అలైన్‌మెంట్ వల్ల చిన్న, సన్నకారు రైతులు తమ వ్యవసాయ భూమిని కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రధానంగా కార్పొరేట్ కంపెనీలకు ప్రయోజనం చేకూరుతుందని వారు వాదిస్తున్నారు. ఓ ఆర్ ఆర్ నుండి 40 కి.మీ దూరం సాధ్యమైనప్పుడు, ఓ ఆర్ ఆర్ నుండి 28.8 కి.మీ దూరంలో మాత్రమే రోడ్డును అలైన్ చేయడం సరి కాదని పేర్కొంటూ, ప్రతిపాదిత ఆర్ ఆర్ ఆర్ రోడ్డు అలైన్‌మెంట్‌ను వెంటనే రద్దు చేయాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ త్రిబుల్ ఆర్ రోడ్డు వల్ల చెరువుల కుంటలు వాగులు పూర్తిగా నాశనం అవుతున్నవి. రేపటి భవిష్యత్తు రైతులు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడుతుంది. జీవన ఉపాధి లేకుండా పోతుంది. ఈ యొక్క కార్యక్రమంలో దొంతగోని పెద్దులు, చెన్నోజు బ్రహ్మాచారి, గాజుల అంజయ్య, నెలికంటి మల్లయ్య, బొల్లేపల్లి భగవంతు, ఈదుల శ్రీకాంత్, ఐతరాజు రాములు, బోయిని మహేష్, నడికుడి నర్సింహ, పిట్ట రాములు, పోలగోని జంగయ్య, కొత్త యాదయ్య, దొంతగోని శంకరయ్య, దేప ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని గ్రామాల్లో వైద్య పరీక్షలు

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**





ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని గ్రామాల్లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్యశాఖ అధికారి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు డాక్టర్, హేమిమా , ఆధ్వర్యంలో ఆరోగ్యం విస్తరణ అధికారి వెంకటరమణ , పెద్ద మల్లారెడ్డి లో ఏఎన్ఎం, హేమలత, స్వరూప, ఆశాకార్యకర్తలు, కాచాపూర్ లో ఏఎన్ఎం శ్యామల, రామేశ్వర్ పల్లెలో ఏఎన్ఎం,మాధవి, సిద్ధ రామేశ్వర నగర్ లో ఏఎన్ఎం,యాదమ్మ, ఆశా కార్యకర్తలు వైద్య శిబిరాల్లో పాల్గొన్నారు. ఈ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

## బోర్లం గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు వైద్య శిబిరం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ గ్రామీణ మండలం కొయ్య గుట్ట గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో శనివారం నాడు విద్యార్థినిలకు వైద్య శిబిరం నిర్వహించారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. హనుమాజీపేట పిహెచ్సి డాక్టర్ ఇమ్రాన్ విద్యార్థులకు ఆరోగ్య జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఈ. ఓ. బి. రవి, హెల్త్ సూపర్వైజర్ పాప, ఎం. ఎల్. హెచ్. పి. తిరుమలేష్, తోపాటు ఆరోగ్య కార్యకర్తలు యశోద, దుర్గామణి, సావిత్రి, ఆశ వర్కర్లు పద్మ, సుచరిత, తోపాటు పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

సాలూర మండల కేంద్రంలో నిర్వహించిన గణేశ్ నిమజ్జన శోభాయాత్రలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.గణనాధునికి పూజలు నిర్వహించి చిన్నారులతో కలిసి కోలాటాలు ఆడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఏఎంసీ చైర్మన్ చీల శంకర్, సాలూర,మందర్నా సొసైటీ చైర్మన్లు అల్లే జనార్దన్, మందర్నా రవి,నాయకులు అల్లే రమేష్,వెంకట్ పటేల్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

